# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 31 , మే 2024 | పేజీలు : 04


## ఆదర్శ ఆర్టీసీ ఉద్యోగులకు నగదు పురస్కారాలు




# గ్రూప్1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి




### పరీక్ష కేంద్రాల్లో చరవాణి, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదు

### కేంద్రంలో అభ్యర్థులకు మౌలిక వసతులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ జూన్ 9న నిర్వహించే గ్రూప్ 1 పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టిఎస్‌పిఎస్‌సి పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 9న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో చరవాణి, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేవన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో వికలాంగ అభ్యర్థులకు ప్రత్యేక సౌకర్యాలను కల్పించాలని సూచించారు. స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్న 32 కేంద్రాల్లో 9745 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. అభ్యర్థులను ఉదయం 10:15 గంటల తరువాతా కేంద్రంలో అనుమతించవద్దని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలో ఎలక్ట్రానిక్ వాచ్‌లు, సెల్ ఫోన్లు, బ్లూటూత్‌తో పాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించవద్దన్నారు. పరీక్షల్లో విధులు నిర్వహించే వివిధ విభాగాల అధిపతులు నిబద్ధతతో పని చేయాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ స్టాల్ చేపట్టాలని, అభ్యర్థుల హాల్ టికెట్ పాటు ఏదైన గుర్తింపు కార్డు వెంట తీసుకరావాన్నారు. పరీక్షలు ముగిసే వరకు ప్రశ్నపత్రాలను ఎట్టి పరిస్థితిలో బయటికి రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డిఎస్‌పి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు చోటు చేసుకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతరం జూన్ 3 నుండి 19 వరకు చేపట్టే బడిబాట బ్రోచర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, ఆర్‌డిఓ వేణుమాధవ్, ఎస్‌వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, కోఆర్డీనేటర్ డాక్టర్ వెంకటేశం, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఏఓ సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధర్మ వైద్యం



మెయిన్ లో...


## విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా



మెయిన్ లో...


# మూలుగుతున్న పారిశుద్ధ్యం

### రేక్కాడితే కానీ డొక్కాడని జీవితం

### అడిగితే బెదిరిస్తున్నారు

### రాత్రికి రాత్రే కట్టిన అడ్డుగోడ

**ప్రజాపక్షం/ఆలేరు :** రేక్కాడితే కానీ డొక్కాడని జీవితాలకు సమస్య వచ్చిన తీర్చే వారే కరువయ్యారు. ఆలేరు పట్టణ కేంద్రంలో టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పుడు 3 ఎకరాల 10 గుంటల భూమిలో 2017 సంవత్సరంలో ఆలేరు పట్టణానికి 64 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మంజూరు చేశారు. అప్పటినుండి నిర్మాణం చేపట్టగా ఏప్రిల్ 4వ తేదీ 2023 రోజున 64 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. కానీ అందులో 52 కుటుంబాలు మాత్రమే నివాసం ఉంటున్నారు. మిగతా 12 మంది ఇప్పటివరకు నివాసంలో లేరని స్థానికులు చెబుతున్నారు. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సబ్బండ జాతి కులాలు నివసిస్తున్నారు.

### బోరు తీసేస్తామని బెదిరింపు



64 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ప్రభుత్వం ఒక బోరు మంజూరు చేసి ఇండ్ల పక్కనే బోర్ వెయ్యగా అది సక్సెస్ అయి 64 కుటుంబాలకు నీరును అందిస్తుంది కానీ పక్కన ఉన్నటువంటి భూమి వారు బోరు మాకే ఉంటదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్న వారిని దుర్భాషలాడుతూ బోరూ మోటారు తీసేస్తామని బెదిరిస్తున్నారు. అదేవిధంగా రూమ్ లో పక్కన ఉన్నటువంటి ఖాళీ ప్లేస్ లో వండుకోవడానికి పోయిలు నిర్మిస్తే వాటిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సజ్జలు కూడా మా స్థలంలో ఉంటున్నాయని సంబంధించిన వారు బెదిరింపు కాల్ చేస్తున్నారు.

### మోరి నుండి ఇండ్లలోకే నీరు



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి రెండు పెద్ద మోరీలు నిర్మించారు. పక్కన సిసి రోడ్డు వేశారు. అప్పట్లో మోరి నీళ్ల డ్రైనేజీ నీరు ఇండ్ల వెనుక భాగం ఉన్నటువంటి భూముల నుండి వాగులోకి చేరేది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఐదు నెలల నుంచి చుట్టూ గతంలో ఉన్న పాలకులు గోడ నిర్మిస్తున్నారని అక్కడ ఉన్న నివాసులు ఆరోపిస్తున్నారు మోరీల ద్వారా నిండిన నీరు నేరుగా ఇండ్లలోకే ప్రవేశిస్తుంది. ఈ విషయంపై స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డికి కాలనీవాసులు వినతి పత్రం ఇచ్చిన ప్రయోజనం లేదని అంటున్నారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ కు చైర్మన్ కు వైస్ చైర్మన్ కు సమస్య పరిష్కరించాలని వినతి ఎన్నిసార్లు ఇచ్చిన పట్టించుకోకపోవడం అసలు సమస్య ఉన్న ప్రదేశానికి రాకపోవడం బాధాకరమన్నారు 45 రోజులుగా ఈ సమస్యపై వినతి ఇచ్చిన ఇంతవరకు మాట్లాడకపోవడం తో పాటు ఏమైనా అడిగితే బెదిరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అప్పట్లో నిర్మించిన సంపు నిండి ఇండ్ల మధ్యలోకి నీరు రావడంతో దుర్వాసనతో జీవించలేకపోతున్నామంటున్నారు. అసలు ఇండ్లలో పడుకోవాలంటే నిద్ర పట్టడం లేదని దుర్వాసన వస్తుందని ఆవేదన తో బాధపడుతున్నారు. ఎండాకాలమే ఈ విధంగా ఉంటే వచ్చేది వర్షాకాలం ఇంకా ఏ విధంగా ఉంటుందో ఒకసారి ప్రజాప్రతినిధులు అధికారులు ఆలోచించాలి.



రాత్రికి రాత్రే గోడనిర్మానం

ప్రభుత్వ భూములు ఎవరో రాత్రికి రాత్రే గోడ నిర్మించారని కాలనీవాసులు ఆరోపణ చేస్తున్నారు. ఉదయం సమయంలో మా కాలనీవాసులమంతా ఎవరి పనిలో వారు ఉంటామని చూసి గోడ నిర్మించారు అది నిర్మించిన నాటి నుండి నేటి వరకు ఎవరు కూడా అక్కడికి రాలేదు ఆ గోడ నిర్మాణం లేకుంటే పక్క నుండి వగు లోకి నీరు చేరేది అని కాలనీవాసులు చెబుతున్నారు. ఇప్పటికైనా కాలనీవాసుల సమస్యలు పరిష్కరించి వారి బాధ తీర్చాలని అధికారులు ప్రజా ప్రతి నిధులను కోరుతున్నారు.

### పుణ్యానికి వచ్చి దాంట్లో ఎలా ఉంటున్నారు

### విలసాగర్ రేణుక కాలనీవాసురాలు



ఏమైనా డబ్బులు పెట్టి ఇల్లు కట్టుకున్నారా పుణ్యానికి వచ్చిందా అంటేనే ఉంటున్నారుగా ఏమైనా సమస్య ఉంటే మీరే తీర్చుకోవాలి మాదాక చెబుతారా అని ప్రజాప్రతినిధులు అంటున్నారు.


తరువాయి 04లో...

# నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



ప్రజాపక్షం/చండూరు : రెండు సంవత్సరముల వరకు ప్రతి నెల 20మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకులను పంపిణీ చేయడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యం అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. గురువారం తన కూతరు కోడి శృతి పుట్టిన రోజును పురస్కరించుకొని 6వ నెల గాంధీజీ పౌండేషన్ ద్వార నిరుపేదలకు అందించే నిత్యవసర సరుకులను మే 30వ తేదీన పంపిణీ చేశారు. అనంతరం చండూరులోని గాంధీజీ విద్యాసంస్థల యందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిత్యవసర సరుకులను అందించడమే కాకుండా తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలతో కలిసి బోజనం చేయడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ జీవితంలో మా కుటుంబం సంపాదించిన సంపాదనలో కొంత శాతం నిరుపేదలకు అందించాలనే లక్ష్యంతో కుటుంబ సభ్యులంతా కలిసి తీసుకున్న సమిష్టి నిర్ణయం అని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు మా గాంధీజీ ఫౌండేషన్ తీసుకువస్తుందని అన్నారు. నిరుపేదలకు చేసే సేవ దేవునికి చేసే సేవతో సమానమని అన్నారు. మనం పుట్టిన పుడు ఏమి తీసుకురాలేదని వెళ్లేటప్పుడు ఏమి తీసుకుపోమని అన్నారు. సమాజంలో ఉన్నంత వరకు మా కుటుంబం పేదలకు సేవ చేస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్, గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ, ఫౌండేషన్ సభ్యులు రావిరాల గణేష్, రావిరాల రమేష్, కోడి ప్రీతి, ఇరిగి వెంకటేశం, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, ఏలే చంద్రశేఖర్, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్టె ఎరువుల విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/చండూరు : పచ్చిరొట్టె ఎరువులైన జీలుగ,జనుము విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు డి.ఎల్లయ్య రైతులకు సూచించారు. గురువారం ఆయన మండల వ్యవసాయాధికారి రేవతితో కలిసి చండూరులోని ఆగ్రో రైతు సేవా కేంద్రం కు ప్రభుత్వం సబ్సిడీ ద్వార వచ్చిన పచ్చిరొట్టె ఎరువుల జీలుగ,జనుము విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు డి. ఎల్లయ్య మాట్లాడుతూ వానాకాలం సీజన్‌కి మునుగోడు వ్యవసాయ డివిజన్ పరిధిలోని మునుగోడు, చండూరు, నాంపల్లి మండలాలోని రైతులు ఆయా గ్రామాల విస్తరణ అధికారికి రైతు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు ఇచ్చి సబ్సిడీ పచ్చిరొట్టె ఎరువులను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఓ టెక్నికల్ మల్లేష్, ఎఇఓ, రైతులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయండి



ప్రజాపక్షం/చింతపల్లి : రైతులు పత్తి విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో నాణ్యమైన వాటినే ఎంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రావణికుమారి తెలిపారు. మండల పరిధిలోని హూమంతాలపల్లి, ధైర్యపురి తండా, దేన్యతండా, కుర్మేడు, వర్కాల గ్రామపంచాయతీలలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు విత్తనాలపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన విత్తన డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని తదనంతరం బిల్లు తప్పకుండా తీసుకోవాలని ఆమె రైతులకు సూచించారు. ప్యాకెట్‌లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేసి, ఆ ప్యాకెట్లను పంట కాలం ముగిసే వరకు భద్రపరుచుకోవాలని అన్నారు. ప్యాకెట్లలో లేని పత్తి విత్తనాలను, గడువు దాటిన విత్తనాలను కొనుగోలు చేయొద్దని ఆమె హెచ్చరించారు. విత్తన కొనుగోలు సమయంలో రైతులు విచారణ, సలహాల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 7288800023ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా క్లస్టర్ ఏఇఓ లు అరుణ, నర్సింహా, మధు, మాధురి, మౌనిక, రైతులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం




ప్రజాపక్షం/గుండాల : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో గురువారం మండల సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ సర్వ సభ్య సమావేశానికి ఎంపిపి తాండ్ర అమరావతి అధ్యక్షత వహించగా స్థానిక ఎంపిడివో దేవిక మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో బడి బాట కార్యక్రమంలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులను వేగవంతంగా సాగుతున్నాయని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఐసిడిఎస్ డిపివో జ్యోత్స్న మాట్లాడుతూ మండలంలోని ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను ఎన్నికల కోడ్ తర్వాత భర్తీ చేస్తామని తెలిపారు.జిల్లా కో ఆప్షన్ ఖలీల్ మాట్లాడుతూ అధికారులు మారుమూల గ్రామాలకు రావాలంటే భయాందోళనలక్కు గురవుతున్నారని ఇక్కడ ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కేమిటి అనిత, సుశీల, మహేష్, మండల కో ఆప్షన్ షరీఫ్దీన్, వెంకటేశ్వర్లు, వైద్యాధికారి హైమావతి, పశువైద్య అధికారి ప్రత్యూష, వ్యవసాయ అధికారి లావణ్య, ఆయా శాఖ ఉధికారులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి...



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : ప్రభుత్వ గుర్తింపు పొందిన నాణ్యమైన విత్తనాలనే రైతులకు విక్రయించాలని దేవరకొండ ఏడిఏ ఆర్. శ్రీలక్ష్మీ గురువారం మండల పరిధిలోని కొల్‌ముంతల్‌పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు వేదికలో కొండమల్లేపల్లి, పిఏపల్లి మండలాల విత్తన విక్రయ డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు విత్తనాలను విక్రయించినప్పుడు ఆధార్ కార్డ్ ద్వారా విక్రయించాలని అన్నారు. విత్తనాలు రైతులకు అమ్మినప్పుడు తప్పనిసరిగా రషీదు ఇవ్వడంతో పాటు ఆ రషీదులో విత్తనాల కంపెనీ పేరు, ఎంఆర్‌పి రేటును రాయాలన్నారు. ఎంఆర్‌పి కంటే ఎక్కువ రేటుకు విత్తనాలను అమ్మకూడదని డీలర్లకు సూచించారు. అన్ని గ్రామాలలో రైతులకు విత్తనాల కొనుగోలు ఇతర అంశాలపై త్వరలో అవగాహన కల్పిస్తామని అన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరిపడే విధంగా స్టాక్ చేసుకోవాలని విత్తన డీలర్లకు సూచించారు. నకిలీ విత్తనాలు ఎవరైన అమ్మినట్లయితే రైతులు, పౌరులు ఎవరైన వ్యవసాయ అధికారులకు సమాచారం ఇచ్చినట్లయితే పోలీసుల సహకారంతో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ అవగాహన సమావేశంలో కొండమల్లేపల్లి, పిఏపల్లి మండల వ్యవసాయ అధికారులు ఎస్. వెంకన్న, ఆర్. పాండు, ఏఈవో సర్దార్, విత్తన డీలర్ల ఆకు వెంకటేశ్వర్లు, వీరగంధం ఆంజనేయులు, నీల విజయ్‌కుమార్, విఠల్, అంజిరెడ్డి, కండె పరమేష్, తేరటిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామాలయంలో మండల పూజ మహోత్సవాలు



ప్రజాపక్షం/నేరేడుచర్ల : పట్టణంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో గురువారం అంగరంగవైభవంగా,అత్యంత సాంప్రదా యబద్ధంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.పురోహితులు నెమ్మని వెంకటరమణ,ఆలయ అర్చకులు అశిష్ ఆధ్వర్యంలో గోపూజ,గణపతిపూజ,నవగ్రహారాధాన, పుణ్యాహ వాచనము,సుగంధ ద్రవ్యాలతో జలాభిషేకం ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో ఏర్పాటు వేదమంత్రాలతో మూల మంత్ర సహిత సుదర్శన హోమం, నైవేద్య ప్రసాదవితరణ చేశారు.ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు జ్ఞాపిక,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఆలయం శంకుస్థాపన జరిపి 40 రోజులు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన ఈమహోత్సవంలో గోపూజ,గణపతిపూజ,అభిషేకాలు,సుదర్శన హోమాలతో,వేదమంత్రాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యల్లో భక్తులు రావడంతో ఆలయ పరిసర ప్రాంతం మొత్తం భక్తులతో నిండి పోయింది. ఆలయ ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు,ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి,రావులపల్లి ప్రసాద్,నాగండ్ల శ్రీధర్, రాచకొండ నాగ మాధవరావు,పులిజాల వెంకటరమణ రావు,మురారిశెట్టి రమేష్,గోళ్ల సుధాకర్,రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి,వెంకట్ రెడ్డి,జెట్టి వెంకన్న,మెట్టు వేణుగోపాల్,మానుకొండ మాధవరెడ్డి,కొణతం చిన్న లచ్చిరెడ్డి, పాల్వాయి గోపాల కృష్ణ, శివ, శ్రీనివాసరావు ఏర్పాట్లను పరిశీలించారు.

## చిన్ననాటి స్నేహితునికి చేయూత...



ప్రజాపక్షం/హాలియా : చిన్నతనం నుంచి ఒకే పాఠశాలలో అందరూ ఆడుతూ పాడుతూ అల్లరి చేస్తూ కలిసిమెలిసి పెరిగిన వారిలో తమ బాల్య స్నేహితుడికి ఆపద వచ్చి అల్లాడుతుంటే చలించిన ఆ స్నేహితులు తలా ఓ చేయి వేసి ఆపదలో ఉన్న స్నేహితునికి ఆర్థిక సాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే అనుముల మండలంలోని హజారి గూడెం గ్రామానికి చెందిన రామాంజనేయులు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అయితే ఈ విషయం తెలియని తన తోటి స్నేహితులు గత వారం హాలియాలోని నిర్మల పాఠశాలలో ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనానికి రామాంజనేయులు రాకపోవడంతో తమ బాల్య స్నేహితుడు గురించి ఆరా తీశారు. పూర్తి వివరాలు తెలుసుకున్న ఆ స్నేహితులకు తమ తోటి స్నేహితుడు అనారోగ్యంతో బాధపడుతూ మంచానికి పరిమితమయ్యాడని తెలుసుకొని చలించిపోయారు. వెంటనే స్నేహితులంతా తలా ఓ చేయి వేద్దామని నిర్ణయించుకొని 50 వేల రూపాయలు పోగు చేశారు. ఆపదలో ఉన్న ఆ తమ స్నేహితుడికి ఈ సహాయం ఎంతో కొంత ఉపయోగపడుతుందని గురువారం రామాంజనేయులు ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందజేయడంతో పాటు అచేతనంగా పడి ఉన్న తమ స్నేహితుడికి వీల్ చైర్,ఎయిర్ బెడ్ అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ముక్కోజు నగేష్, జూపల్లి వెంకటేశ్వర్లు, చాపల మహేష్, అనుముల శంకర్, గోపిశెట్టి సైదులు, మస్తాన్, కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై సిఐటియు నిరంతర పోరాటం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : కార్మికుల సమస్యలపై సిఐటియు నిరంతరం పోరాటం చేస్తుందని సంఘం జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాంబాబు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. పోరాటాలతో సాధించుకున్న చట్టాలను కార్పొరేట్ శక్తుల కోసం వాటిని సవరించి నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతన చట్టాన్ని సవరించి పనికి తగిన వేతనం అందేలా పాలకులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకనబోయిన శేఖర్, వి సాయి కుమార్, బాలరాజ్, శ్యామ్, దశరథ, శివ, మురళి, శ్రీనివాస్, నాగభూషణం, యాదగిరి, వెంకట్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మెకానిక్ సభ్యులు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : నాంపల్లి మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన భల్ల ఆంజనేయులు కొండమల్లేపల్లిలో కారు మెకానిక్‌గా పనిచేస్తూ మార్చి 28వ తేదిన అనారోగ్యంతో మృతి చెందాడు. అతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పెద్దదిక్కు కోల్పోయిన ఆ కుటుంబాన్ని చూసి చలించిపోయిన దేవరకొండ ఆల్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు, తోటికార్మికులు అందరు కలిసి గురువారం ఆంజనేయులు కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ మెకానిక్ అసోసియేషన్ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు మగ్బుల్, రాము, చారి, ఆటో మగ్బుల్, కొమ్మినేని ఆంజనేయులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను సన్మానించాలి

ప్రజాపక్షం/మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ఉద్యమాన్ని ఉద్భతం చేసి ముందుకు నడిపిన తెలంగాణ ఉద్యమకారులను, తెలంగాణాకై బలిదానం చేసిన అమరుల కుటుంబాలను తెలంగాణ ఆవిర్భావం రోజైన జూన్ 2న ఘనంగా సన్మానించాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్ కోరారు. గురువారం మిర్యాలగూడలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకి అమరుల త్యాగం, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి దోహదపడిందన్నారు. అలాంటి వారిని రాష్ట్ర సిద్ధించాక విస్మరించారని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా అలాంటి ఉద్యమకారులను, అమరుల కుటుంబాలను గుర్తించి సన్మానించి గౌరవించాలని సూచించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఉద్యమకారులను గౌరవించాలన్నారు.

# తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసే కుట్రలో కాంగ్రెస్ : కృష్ణ

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బ తీసే కుట్ర భాగంగానే ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి తెలంగాణ రాజ చిహ్నాన్ని మార్పు చేస్తున్నారని బిఆర్ ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ ఆరోపించారు. చౌటుప్పల్‌లో విలేకరుల సమావే శంలో మాట్లాడారు. రాష్ట్ర చిహ్నం మార్చలనే పనికి రాని ఆలోచన అన్నారు. తొలిదశ పోరాటం నుండి మలిదశ పోరాటం వరకు జరిగిన పోరాటంలో పాత్ర లేని రెవంత్ రెడ్డి తెలంగాణ లోగోను ఆంధ్ర నాయ కులు సలహాతోనే మార్చడానికి ప్రయత్నం చేస్తున్నా రని విమర్శించారు. ఉద్యమ కాలంలో వేలాది మంది ఉసురు పోసుకున్న కాంగ్రెస్ రాష్ట్రంలోకి అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పాలన కోనసా గిస్తుందని తెలిపారు. అధికారంలోకి రావా



డానికి ఇచ్చిన హామిలను అమలు చేయకుండా తెలం గాణ ప్రజల ఆత్మగౌరవాలతో ఆటలాడుకోవడం సిగ్గు చేటని అన్నారు. పదేళ్ళ నుండి ఉన్న రాష్ట్ర లోగోలో ఉన్న తప్పేంటో ప్రజలకు వివరించాలని అన్నారు. లోగోను ఆనాటి ప్రభుత్వం ఉద్యమకారు లతో, ప్రజల ఆక్షాంక్షలకు అనుగు ణంగా, తెలంగాణ సంస్కృతి ప్రతిబిం చేలా రూపొందించడం జరిగిందని, అందులో ఏమైనా మార్పులు చేయాలను కుంటే ఉద్యమకారులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలి తప్ప ఇష్టరాజ్యంగా మార్పులు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. తెలం గాణ అస్థిత్వాన్ని సంస్కృతిని దెబ్బతీసేలా వ్యవహ రిస్తే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

## హునుమాన్ జయంతి ఉత్సవాలు ప్రారంభం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలం లోని గోపాలపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ ప్రధాన అర్చకులు అలహరి నర్సింహాచా ర్యులు, ముడుంబై అన్వేష్‌కుమారచార్యులు స్వామివారికి అభిషేకాలు, సహస్త్రనామార్చన పూజలు, ఆకుపూజ, అష్టోత్తరం, మంత్రపుష్పనీ రాజనాలతో పూజలు నిర్వహించారు. కార్యక్ర మంలో ఆలయ ఈవో వెంకటచలపతి, హనుమాన్ జయంతి ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత, ప్రమాణాలు పాటించాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మునిసిపా లిటీ పరిధిలో నిర్మాణం చేస్తున్న రోడ్లను నాణ్య తగా నిర్మాణం చేయాలని మునిసిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు.మునిసిపాలిటీలోని 10వార్డు పరిధిలో మార్కెండయ గుడి నుండి వలిగొండ రోడ్డు వరకు నిర్మాణం చేస్తున్న రోడ్డును గురు వారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం మునిసిపాలిటీలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొడిగే అరుణబాలకృష్ణ, బిజెపి సినియర్ నాయ కులు ముత్యాల భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయ కులు దేప రాజు, వార్డు ఆఫీసర్ బొంగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి కరపత్రాల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ మునిసిపాలిటీ లోని బిసి కాలనిలోని పెరుమాళ్ళ ఆంజనేయ స్వామి ఆలయంలో కరపత్రాలను మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు గురువారం ఆవిష్కరించారు. జూన్ 1 న జరిగే జయంతి కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు ఆంజనే యులు,ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస చారి,కోశాధికారి పోలోజు శ్రీనివాస్, కాలని వాసులు ముత్యాల భూపాల్ రెడ్డి,ముత్యాల హను మంత్‌రెడ్డి, దేప రాజు తదితరులు పాల్గొన్నారు.

## మూతపడిన బడులను తెరిపించాలి



**ప్రజాపక్షం/నూతనకల్ :** మూతపడిన పాఠశాలలను తెరిపించాలని సూర్యాపేట సామాజిక అధ్యాయన వేదిక కన్వీనర్, న్యాయవాది లింగంపల్లి భద్రయ్య ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని నూతనకల్ ఆవాసం రామలింగాపురం, బక్కహేమ్లా తండా ఆవాసం బద్యతండాల్లో ముతపడిన పాఠశాల లను తెలపించాలని కోరుతూ అభిప్రాయసేకరణ చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 3 నుండి జరగబోయే బడిబాట కర్యక్రమంలో మూతబ డిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించి ఉపాధ్యాయులచే విద్యార్థుల నమోదు ప్రక్రియ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మూతపడిన ప్రభుత్వ పాఠశాలలు అన్నిం టిని తిరిగి తెరిపించి పేద విద్యార్థులకు విద్యఅందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలల్లో విద్యార్థు లకు మౌళిక వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టు లను యుద్ధప్రాతిపదికన భర్తీ చేసి పాఠశాలల పర్యవేక్ష ణను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు చామకూరి నర్సయ్య, నారబోయిన వెంకట్ యాదవ్, జి కోటయ్య, ఆవుల నాగరాజు, నాగేందర్ నాయక్, మాధవ రెడ్డి, యోగానంద, ఆనందభాస్కర్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయిల్‌పామ్ తోటల సాగులో పూత తీయడంపై అవగాహన

**ప్రజాపక్షం/ రామన్నపేట :** ఆయిల్ ఫామ్ తోటల సాగులో అబ్లీషన్ ( పుల గుత్తులు తీసే విధానం)పై ఉద్యానవన, తెలంగాణ ఆయిల్ ఫెయిడ్ ఆధ్వర్యంలో మండంలో సిరిపురం గ్రామంలో ఆయిల్ ఫెయిడ్ క్షేత్రంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ఆయిల్ ఫెయిడ్ జిల్లా మేనేజర్ ఎండి.ఖాజా మోహినొద్దిన్, జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్‌కు మార్‌లు హాజరై మాట్లాడుతూ ఫామ్ అయిల్ రైతులు తోటలకు 30నెలలలోపు క్రమ పద్దతిలో అబ్షిన్‌పై అవ గాహన కలిగి ఉంటే దీని మూలంగా పంట సాగు వృద్ధి చెందుతుందన్నారు. అదే విధంగా ఫీడింగ్, ఫర్టిలైజేషన్, నీటి సాగుపై అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్



తోటల పెంపకంలో రైతులకు క్రమం తప్పకుండా మొక్కల పరిరక్షణపై పాటుపడాలన్నారు. రైతు సంర క్షణ సరైన పద్దతిలో ఉంటేనే చెట్టు పెరుగుదలతోపాటు సాగు దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులకు లాభదా యకంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో ఫామ్ అయిల్ రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/డిండి :** ప్రజా ప్రభుత్వంలో ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లా డుతూ ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారంటీ లను సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం



పక్కగా అమలు చేస్తుందని అందులో ఎవరికి ఎలాంటి అపోహలకు తావులేదని అన్నారు. ఇప్పటికి సబ్బండ వర్గాల సంక్షేమ దిశగా ప్రభుత్వం అడుగులేస్తుందని ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందరికి అందించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు ఇవ్వ లేదని అలాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరం అని అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు ఇప్పటికి ప్రభుత్వం ప్రకటించిదని అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ పథకాల పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేసిందని ప్రజలకు మంచి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలందరూ ప్రజా పాలనలో సంక్షేమ ఫలాలు పొందుతారని అన్నారు.

## పత్తి విత్తనాలు నిర్ణయించిన ధరలకే అమ్మాలి



వ్యవసాయ శాఖ

**ప్రజాపక్షం/డిండి :** పత్తి విత్తనాలు నిర్ణయించిన ధరల కంటే అధికంగా అమ్మితే చర్యలుంటాయని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు అన్నారు. గురు వారం మండలంలోని శాంతిగూడెం, కందుకూరు గ్రామాలలో విత్తనాల డీలర్ల దుకాణాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డీలర్లు పత్తి విత్తనాల ప్యాకేట్లను ఎంఆర్‌పి ధరలకే అమ్మాలని, విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను రికా ర్డులో నమోదు చేసుకోవాలని, రైతులు ఆతరై జర్ డీలర్ల వద్దనే పత్తి విత్తనాలు కొనుగోలు చేసి రసీదు పొందాలని సూచించారు. ఎర్రారం గ్రామంలో ఏఈవో సాయితేజ రైతు లకు అవగాహన కల్పిస్తూ రైతులు నకిలీ విత్తనాలు కొని మోస పోవద్దని విక్రయ డీలర్ల వద్ద బోల్గార్డ్2 ఎంఆర్‌పి రేట్ 864కే విత్తనాలను డీలర్లు రైతులకు అమ్మాలని సూచించారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని, లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద నే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.

## హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యం



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** కార్మి కుల హక్కుల కోసం పోరాటాలే శరణ్యమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా అన్నారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చౌటు ప్పల్ సిఐటియు కార్యాలయం ఎదుట జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టా లను రద్దు చేసిందని అన్నారు. సిఐటియు నిరంతరం కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తుందని తెలిపారు. కార్మికులు ఐక్యంగా పోరా టాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, నాయకులు బత్తుల దాసు, గోశిక కర్ణాకర్, బొడ్డు రాజు,జొన్నకంటి దేవయ్య, ఎండి.ఖయ్యూం, అంతటి ఆశోక్, రమేష్, కార్తిక్, గువ్వల చంద్రయ్య, కొంతం శ్రీనివా స్‌రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గోన్నారు.

## సామాజికవేత్తకు అంతర్జాతీయ పురస్కారం

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** విద్యా, వైద్యం, సామాజిక రంగాల్లో సేవలు అందిం చిన ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకులు, సామాజికవేత్త, పాస్టర్ ధీరా వత్ హన్యానాయక్ అంత ర్జాతీయ అవార్డు అందుకు న్నారు. ఇటీవల పెరంబు



తూరు తమిళనాడులో జరిగిన కార్యక్రమంలో అంతర్జాతీయ ప్లాటినం లీడర్‌షిప్‌కు అవార్డును ఆ సంస్థ ప్రతినిధులచే షీల్డ్, సర్టిఫి కెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు. సంఘ సంస్కర్త మదర్‌థెరిస్సాను ఆదర్శంగా తీసుకోని సామాజిక సేవలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అంతర్జాతీయ అవార్డు అందుకున్న హన్యానాయక్‌ను విద్యా, సామాజికవేత్తలు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** స్థానిక మండల పరిషత్ కార్యా లయం నందు ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఎంపిడివో లావణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో సకాలంలో హజరు కావాలన్నారు.జూన్ 2న ఎంపిడివో కార్యా లయం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

## సేవారత్న జాతీయ అవార్డు అందుకున్న కూరేళ్ళ కృష్ణాచారి




**ప్రజాపక్షం/చందంపేట :** మండల పరిధిలోని చిత్రియాల గ్రామా నికి చెందిన కూరేళ్ళ కృష్ణచారి గత 10 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్, స్వర్ణకారులు, బిసి సంఘంలో అనేక రకాల పదవులు చేస్తూ ప్రజలకు సేవ చేస్తూ నిత్యం సమాజ సేవ చేసినందుకు గాను గుర్తించి బహుజన సాహిత్య అకాడమి జాతీయ చైర్మన్ నల్ల రాధ కృష్ణ మరియు నల్గొండ జిల్లా సెలెక్టెడ్ కమిటి జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అవార్డుకు ఎన్నిక చేశారు. ఎన్నిక చేసినం దుకు కృతజ్ఞతలు తెలిపారు. జూన్ 10వ తేదని పూణేలో నిర్వహించే బహుజన రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా సేవారత్న జాతీయ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ



ప్రజాపక్షం/బొమ్మలరామారం : ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడీ జన్మదిన వేడుకలను మండలంలోని చీకటిమామిడి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాముల నాయక్, ఎంపిటిసి శ్రీహరి నాయక్, ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణ, నాయకులు కట్ట నరసింహ, దోకురి కృష్ణ, తునికి మహేష్, గుల్లని సుధాకర్, అన్ని గ్రామాల యువజన నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## జూన్ మాసం రేషన్ బియ్యం విడుదల

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ఆహార భద్రత కార్డు దారులకు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ బియ్యం మంజూరు చేశారు. జూన్ 1 నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ షాపులు తెరిచి రేషన్‌కార్డుదారులకు ఉచితంగా అందజేయాలని డిఎస్ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4,66,061 మంది రేషన్ కార్డుదారులకు 6833.686 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించడం జరిగిందన్నారు. అందులో 4.35,880 కార్డులకుగాను 5949.848 మెట్రిక్ టన్నుల బియ్యం, 30,118 అంతోదయ కార్డుదారులకు 883.408 మెట్రిక్ టన్నుల బియ్యం, 63 అన్నపూర్ణ కార్డుదారులకు 0.430 మెట్రిక్ టన్నుల బియ్యం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.త

## ఆదర్శ ఆర్టీసీ ఉద్యోగులకు నగదు పురస్కారాలు



ప్రజాపక్షం/మిర్యాలగూడ : మిర్యాలగూడ డిపో ఆర్టీసీ డిపో ఉద్యోగులు కిలోమీటర్ ఆదాయం సాధించి ఆర్థికంగా, కేఎంపీఎల్ సాదించి డీజిల్ పొదుపు చేసి ఆయా స్థాయిల్లో డిపోను బలోపేతం చేసినందుకు మే నెలలో డ్రైవర్, కండక్టర్లు, మెకానిక్, శ్రామిక్, ఎక్స్ట్రా మైలేజ్ విభాగంలో ఎన్నికైన ఆదర్శ ఉద్యోగులకు ప్రత్యేకంగా ప్రత్యేకంగా ప్రశంసలు తెలియచేస్తూ ఆదర్శ అభినందన సభ గురువారం నిర్వహించి వారిని అభినందిస్తూ నగదు పారితోషికం, ప్రశంసా పత్రాలను డిపో మేనేజర్ బి.పాల్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలలో వీరిని ఆదర్శంగా తీసుకుకుంటూ ప్రతి ఒక్కరు పురస్కారాలు అందుకునేందుకు ముందుండాలన్నారు. కార్యక్రమంలో భారతిబాయి, ఎంఎఫ్ యాదగిరిలు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు కారు బోల్తా

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : ప్రమాదవశాత్తు కారు బోల్తా పడిన సంఘటన గురువారం భువనగిరి శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు వరంగల్ కు వెళ్తున్నారు. మార్గమధ్యలోని భువనగిరి సమీపంలో ఉన్న అనంతరం ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్దకు రాగానే వెనుక నుంచి గుర్తులేని వాహనం ప్రమోద్ షాతు కారును ఢీకొట్టింది. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.

## వేర్ హౌసింగ్ ఆస్తి పన్ను రూ.83,364 చెల్లింపు

ప్రజాపక్షం/మిర్యాలగూడ : మిర్యాలగూడ మున్సిపాలిటిలో పన్నుల వసూళ్లలో భాగంగా రాష్ట్ర వేర్ హౌజింగ్ కార్పోరేషన్ గోదాముల పన్ను కింద సుమారు రూ.83,364 ను గురువారం చెల్లించారని మున్సిపల్ కమీషనర్ యూసుఫ్, రెవెన్యూ ఆఫీసర్ కల్యాణిలు తెలిపారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యాయని, బకాయిలు, ప్రస్తుత సంవత్సర ఆస్తి పన్నులు వసూలు ముమ్మరం చేస్తామన్నారు.

# మత్స్య సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నల్లగొండ జిల్లా మత్స్య సొసైటీకి గత కొన్ని నెలలుగా ఎన్నికలు నిర్వహించకుండా అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తుందని తక్షణమే ఎన్నికల నోటిఫికేషన్ వేసి జిల్లా సొసైటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకనబోయిన రమణ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో మత్స్యశాఖ జిల్లా అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా జిల్లాలో మత్స్య సొసైటీని ఏర్పాటు చేయకుండా చీఫ్ ప్రమోటర్‌ను నియమించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సరైంది కాదని తెలిపారు. నూతనంగా ఏర్పాటు అయిన కొత్త జిల్లాల్లో మాత్రమే నూతన జిల్లా సొసైటీని ఏర్పాటు చేసి అట్టి సొసైటీకి మాత్రమె చీఫ్ ప్రమోటర్ ని జనరల్ బాడిని ఏర్పాటు చేయాల్సి ఉంటుందనీ ఆ మేరకు జిల్లా నుండి విడిపోయి కొత్తగా ఏర్పడిన సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఆ ప్రాతిపాదికనే నూతన జిల్లా మత్స్యసొసైటీలు ఏర్పాటయ్యాయని గతంలో ఉన్న నల్లగొండ జిల్లా మత్స్య సొసైటీకి రాజ్యాంగ బద్దంగా రహస్య ఓటింగ్ బ్యాలెట్ పేపర్ ద్వారా ఎలక్షన్ పెట్టాల్సివుండగా జిల్లాలో ఇప్పటివరకు ప్రభుత్వం తరపున మత్స్యశాఖ ఏర్పాటు చేసిన 249 మత్స్య సొసైటీలలో ఎన్నికలు జరగకుండా ఉన్న అతి పెద్ద ప్రాజెక్ట్ లైన మూసి రిజర్వాయర్, ఏ కే బీ ఆర్ ప్రాజెక్ట్ లతో పాటు పెండింగ్ లో ఉన్న వందకు పైగా



మత్స్య సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాముల అశోక్ ముదిరాజ్, రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు జిట్టబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు గుడిసె కృష్ణ, రాఖి పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలి





ప్రజాపక్షం/నల్లగొండ : జిల్లా వ్యాప్తంగా ఐకెపి కేంద్రాల్లో వరి ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ 1 నుంచి 7 వరకు స్థాయి సంఘ సమావేశం గురువారం చైర్మన్ నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు జడ్‌పిటిసిలు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కారణంగా అనేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం నుంచి వచ్చిన డబ్బులు కూడా దుర్వినియోగమవుతున్నాయని, ఎన్నికల కోడ్ ముగియగానే వెంటనే పనులను శరవేగంగా పూర్తి చేయాలని కోరారు. కనగల్ మండలం జడ్‌టిపిసి వెంకటేశం మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించేందుకు కాలువ పనులకు అంచనా వేయాలని ఇప్పటికే వర్షాలు రాక రైతులు నీటి కోసం ఇబ్బందులు పడుతూ వలసలు పోతున్నారని అన్నారు. కనగల్ చెరువు కట్టపై ఇరువైపులా చెట్లు పెరగడంతో రైతుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని తొలగించాలన్నారు. నల్లగొండ జడ్‌పిటిసి వంగూరి లక్ష్మయ్య మాట్లాడుతూ రైతులు చెరువుల నుండి మట్టి తీసుకెళ్లి పొలాల్లో చల్లుకుంటున్నారని వాటికి ప్రభుత్వమే పర్మిషన్ ఇవ్వకుండానే రైతుల పేరుతో ఇతర వాటికి మట్టిని తరలిస్తున్నారని వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు. సమావేశంలో సిఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, ఎంఎల్‌సి అలుగుబెల్లి నర్సిరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో రాణించాలి

ప్రజాపక్షం/బొమ్మలరామారం : ఉన్నత చదువులు చదివిన యువత ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు రాలేవని నిరాశ చెందవద్దని స్వయం ఉపాధితో రాణించి జీవితంలో పైకి రావాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం బొమ్మలరామారం మండల కేంద్రంలో మండలంలోని బోయిన్పల్లి మాజీ సర్పంచ్ హనుమంత రెడ్డి కుటుంబ సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ స్టీల్ అండ్ సిమెంట్ దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దుకాణం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి తో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ స్వయం ఉపాధితో రాణించే



వారికి ప్రభుత్వ ప్రోత్సాహం తప్పక ఉంటుందని ఆయన అన్నారు వ్యాపార రంగంలో రాణించి ఆర్థికంగా ఎంతో మంది యువత ఎదిగారని వారిని ఆదర్శంగా తీసుకొని వ్యాపార వాణిజ్య రంగంలో యువతముందుకు పోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూలుగుతున్న పారిశుద్ధ్యం

(మొదటి పెజీ తరువాయి..)

అంటున్నారు.

### చెత్త బండి రావడం లేదు ఎండి జాంబి బేగం

సుమారు నెలరోజుల నుండి చెత్త బండి రావడం లేదు చెత్త వెయ్యాలంటే కిలోమీటర్ నడుచుకుంటూ పోయి వాగులో వేయవలసిన పరిస్థితి వస్తుంది ఇప్పటికైనా మున్సిపల్ సిబ్బంది చెత్తను సేకరించాలి.

### దోమలు కుట్టడం వల్ల ఇలా అయ్యాను

మోరీలు శుభ్రం చేయకపోవడం వల్ల దోమలు అధిక సంఖ్యలో ఉండి రాత్రివేళ ఇలా అయితే పడుకోవడానికి నరకం చూపిస్తున్నాయి. ఉడుకో పోతా ఉందని బయట పడుకుందాం అనుకుంటే దోమలు కరిచి రోగాల బారిన పడ్డాను.

### మూడు ఎకరాల 10 గుంటలు లేదు గోరింట రాజు

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి గత టీఆర్ఎస్ ప్రభుత్వం మూడు ఎకరాల 10 గుంటలు ఉందని చెప్పగా ఇప్పుడు పాలకుల చేతిలోకి అక్రమంగా భూములు వెళ్లడంతో భూమి తక్కువగా ఉంది సంబంధించిన చైర్మన్ ను అడుగుతే గతంలో గిట్లే ఉంది ఇప్పుడు గిట్లనే ఉంటది నేను ఏం చేయాలి అని సమాధానం చెబుతున్నాడు.

### తొందరలోనే సమస్య పరిష్కరిస్తాం మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య నా దృష్టికి వచ్చింది జూన్ 4వ తేదీ ఎన్నికల కోడ్ అయిపోతుంది. వెంటనే సమస్య కలెక్టర్ దగ్గరికి వెళ్లి పరిష్కరిస్తా కబ్జా చేసిన వారిని కూడా ఎవర్ని వదిలిపెట్టను మండల తాసిల్దార్ ఆర్ఐ సహకారంతో కాలనీవాసులకు న్యాయం చేస్తా.

### చెత్తను తీసేపిస్తా మున్సిపల్ కమిషనర్ లావణ్య

డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మోరిలో ఉన్నటువంటి చెత్తను ప్లాస్టిక్ తీసివే పిస్తా మున్సిపల్ సిబ్బంది పనిచేయడంలో ముందున్నారు. కాకుంటే అక్కడ చిన్న సమస్య ఉంది కాబట్టి వెళ్లలేక పోయారు వర్షాకాలం రాకముందే సమస్యను పరిష్కరిస్తున్నాను ఏమైనా సమస్యలు ఉంటే మాకు సమాచారం ఇవ్వగలరు.

## విఆర్‌పి జిల్లా అధ్యక్షుడిగా బాబురాం





ప్రజాపక్షం/దేవరకొండ : విద్యార్థుల రాజకీయ పార్టీ దేవరకొండ ఇంచార్జీగా పనిచేస్తున్న దేవరకొండ నియోకవర్గం నేరేడుగొమ్ము మండలం గుర్రపు తండాకు చెందిన కేతావత్ బాబురాం నాయక్‌ను వీఆర్పి జిల్లా అధ్యక్షులుగా వీఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు యెచ్చ సునీల్ నియమించినట్లు బాబారాం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర కమిటికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య



ప్రజాపక్షం/మిర్యాలగూడ : ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకోని చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. మిర్యాలగూడ మండలం జంకుతండా పరిధిలోని జంగాలకాలనీకి చెందిన కొండపల్లి శేఖర్ (23) ఉరి వేసుకోని మృతి చెందాడు. ఈ ఈనెల 28న శేఖర్ ఇంట్లో పైపుకు తాడుతో ఉరి వేసుకోగా వెంటనే చూసిన వారు ఉరి తీసి దింపి వెంటనే ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స జరిపారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. పాత ఇనుము వ్యాపారం చేస్తున్న శేఖర్ ఆర్థిక ఇబ్బందులతో మృతిచెందాడు. అతని భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. గురువారం మృతదేహానికి స్థానిక ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు పోలీసులు అప్పగించారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన గురువారం భువనగిరిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 45 సంవత్సరాల గుర్తుతెలియని మగ వ్యక్తి పట్టణ భువనగిరి ఖిలా సమీపంలో ఉన్న ఆలయం వద్ద మృతదేహం పడి ఉంది. ఇది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.